# 11

# "క్రీస్తు సంఘములు"

*"పవిత్రమైన ముద్దుపెట్టుకొని యొకనికొకడు వందనములు చేయుడి. క్రీస్తు సంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి" (రోమా 16:16).*

న్యాయాధిపతులు 11లో యెఫ్తా అమ్మోనీయులకు విరోధంగా సైన్యాన్ని నడిపించి జయించాడు. అయితే అతని విజయం తీపి చేదు కలదిగా, ఆనందోత్సవాలతోను, దుఃఖపూరితమగు కన్నీటితోను కూడినదైయుంది. యుద్ధానికి ముందుగా దేవునితో అతడు చేసిన వాగ్దానాన్ని బట్టి, తాను మాట యిచ్చిన ప్రకారం తన కుమార్తెను అర్పించవలసిన అవసరం మహోత్సవాన్ని త్వరలోనే తుంచివేసింది. అతని దుఃఖానికి తోడు, ఎఫ్రాయిమీయులతో అతనికి వివాదం రేగింది. అది అతని బంధుజనుల మధ్య తీవ్ర సంఘర్షణగా రూపొందింది (న్యాయాధి. 12:1–7). పాత నిబంధనలో ప్రస్తావించబడిన ఇశ్రాయేలీయుల అంతః కలహాలలో యిది మొదటిది.

యెఫ్తా యొక్క యుద్ధ నిపుణులైన మనుష్యులతో ఎఫ్రాయిమీయులు సాటిరారు. అతని ప్రజలు వారిని సునాయాసంగా జయించి, యొర్దాను నది దగ్గర ఎఫ్రాయీము మన్యము నానుకొనియున్న రేవులను వారు పట్టుకున్నారు. యుద్ధ భూమినుండి తప్పించుకొని పారిపోతున్న ఎఫ్రాయిమీయులను అడ్డగించడానికి తాత్కాలికమైన అడ్డంకులను నిలిపారు.

ఆ అడ్డంకుల వద్ద ఆపివేయబడ్డ ఎఫ్రాయిమెవడైనా సరే పరిశీలననుంచి తప్పించుకోడానికి తన మన్య సంబంధాన్ని ఒప్పుకోడని తెలిసి యెఫ్తా, ఎఫ్రాయిమీయులు సాధారణంగా నెగ్గలేని ఒక పరీక్షను పెట్టాడు. అడ్డంకులను దాట వచ్చిన వారందరినీ "షిబ్బోలెతను" అనే పదాన్ని పలకమనవలసిందని అతడు తన మనుషులకు ఆదేశించాడు. వారున్న సంస్కృతి నేపథ్యం కారణంగా, ఎఫ్రాయిమీయులు "ష" అనే శబ్దానికి "స" అని పలుకుతారు. ఏమీ ఆలోచించకుండా వాళ్ళు "షిబ్బోలెత్" అన్న పదానికి బదులు "సిబ్బోలెత్" అని పలికారు. రేవుల దగ్గర ఆపబడిన ఎఫ్రాయిమీయులు యెఫ్తా వేసిన చిన్న పథకం వల్ల ఎంతో సులభంగా గుర్తించబడ్డారు. యెఫ్తా యొక్క పన్నాగముతో

యొర్దాను రేవుల వద్ద చంపబడిన ఎఫ్రాయిమీయులు నలువది రెండువేల మంది.

ఇశ్రాయేలీయుల చరిత్రలో అసాధారణమైన ఈ గాథ – ఒక పదం – ఒక చిన్న శబ్దం లేక ధ్వని – తీవ్రమైన పరిణామాలను – చావు బ్రతుకుల పరిణామాలను తెస్తుందనడానికి ఉదాహరణగా ఉంది. చిన్న మాటలకు కొన్ని సార్లు పెద్ద అర్థాలుంటాయి!

"అల్పమైన దాని ప్రాముఖ్యత" అనే ఈ సత్యాన్ని మన ప్రభువుకును క్రొత్త నిబంధన సందేశానికిని వర్తింపచేద్దాం. లేఖనం యొక్క పద ప్రయోగాలు సత్యాన్ని తెలియపరచేవై యుండగా, వాటికి కట్టుబడియున్న ప్రతి క్రైస్తవుడును, లేఖనాలు ఏమి చెప్పుతున్నాయి; అవి ఎలా చెప్పుతున్నాయన్న సంగతిని జాగ్రత్తగా పరీక్షించాలి.

మొదట్లో, లేఖనంలోని ఒక మాట అంత ప్రాముఖ్యమైనట్టు కన్పించకపోవచ్చు; అయితే యథార్థమైన పరిశీలనతో, అసాధారణమైన భావాన్ని అది కొనిపోతున్నట్టు మనం కనుగొనవచ్చు. ఉదాహరణకు, రోమా 16:16లో కన్పించే "క్రీస్తు సంఘములు" అనేది సందర్భానుసారమైన దృశ్యంలోని ఒక భాగమై ఉన్నట్టుగానే గోచరించవచ్చు, అంటే లేఖన భాగంలో దానికే ప్రత్యేకమైన వాక్యార్థం లేనట్టును, పాఠకునికి ప్రత్యేకమైన ఏ సందేశం లేనట్టును కన్పించవచ్చు. ఏదియెలాగున్నా, ఈ పద ప్రయోగాన్ని విడదీసినప్పుడు, అది ప్రాముఖ్యతతో నిండినట్టు స్పష్టమౌతుంది.

"సంఘాన్ని మనం ఎలా సూచించినా ఫరవాలేదు. పేర్లు, బిరుదులలో ఏమీ లేదు. నీవేమైయున్నావో అనే దానిలోనేగాని, నీవు ఎలా పిలువబడ్డావు అనే దానిలో ఏమీ లేదు" అని ఒకడు అనవచ్చు. ఇట్టిది నిజంగా సత్యమేనా? యెఫ్తా తప్పక ఈలాటి వాదన చేసియుండేవాడు కాడు. తాను మాట్లాడే తీరును బట్టి ఒకడు గుర్తింపబడతాడనే సంగతి అతనికి తెలుసు. ఒక గుర్తింపును బట్టి, జీవితాన్ని బట్టి ఒకడు వేరుచేయ బడవచ్చుననేది దేవుని భావమైయుంది. అలాగుననే, ఒక క్రైస్తవుడు, "నాస్తికుడని" గాని "విగ్రహారాధకుడని" గాని తన్ను తాను పిలుచుకోడు. లేక మరి యింకేదైనా ఒప్పని విధంగా పిలిపించుకొనడానికి క్రైస్తవుడు యిష్టపడడు. మనలో ప్రతి భాగం, – మనకు మనం వర్తింపజేసికొనే పేరుల విషయంలో సహితం, – మనం క్రీస్తుకు చెందినవారమని చెప్పుకోవలసివస్తుంది.

సంఘమును "క్రీస్తు సంఘమని" పరిశుద్ధాత్మ ఎందుకు సూచించాడు? ఇందులో సందేహం ఏదైనా ఉందా? సంఘము క్రీస్తు సంఘమే! వాస్తవానికి, క్రొత్త నిబంధన సంఘం యొక్క వర్ణనపై ప్రత్యక్షమైన వెలుగును ఈ పద ప్రయోగం బాగా ప్రసారం జేస్తోంది. దాన్ని జాగ్రత్తగా ఆలోచించి, అందులో కనుగొనబడిన సత్యాన్ని మనం ఆలోచన చేద్దాం.

## ఆత్మ సంబంధమైన వాస్తవం

మొదటిగా, సంఘము సజీవమైన వాస్తవమని, ఉనికిలోనున్న జీవియని ఆ రెఫరెన్స్ తెలుపుతుంది. సంఘమనేది ఇక మీదట రాబోయే ఏదో ఒకదానిని గూర్చిన వాగ్దానం కాక, వచ్చియున్న ఒక దానిగా అది భావిస్తుంది. పౌలుచే రోమా 16:16లోని మాటలు వ్రాయబడే సమయానికి, సంఘం రోమా సామ్రాజ్యమంతటను వ్యాపిస్తూ ఉంది. పౌలు

వ్రాస్తున్న ప్రాంతమందున్న క్రీస్తు సంఘాలు, రోములో ఉన్న క్రీస్తు సంఘాలకు వందనాలు తెలుపుతున్నాయి.

మోషే యుగం కొనసాగిన దీర్ఘ సంవత్సరాలన్నింటిలో, "అంత్య దినాలనే" యుగాన్ని గూర్చి ప్రవచన సంబంధమైన సూచన స్తంభాలను నాటుకొంటూపోయారు. దాని ఆరంభంలో పరమందున్న దేవుడు తన రాజ్యాన్ని స్థాపించుతాడు (దానియేలు 2:44). తన పరిచర్య ప్రారంభమందు, కాలము సంపూర్ణమైనదని ప్రభువైన యేసు ప్రకటించాడు: "యోహాను చెరపట్టబడిన తరువాత యేసు – 'కాలము సంపూర్ణమైయున్నది, దేవుని రాజ్యము సమీపించియున్నది; మారుమనస్సు పొంది సువార్త నమ్ముడని చెప్పుచు దేవుని సువార్త ప్రకటించుచు, గలిలయకు వచ్చెను' " (మార్కు 1:14, 15). రానున్న ఆ పరలోక రాజ్యమును యేసు తన "సంఘము" అని పిలిచాడు, మరియు ఆయన దానిని కట్టుదునని వాగ్దానం చేశాడు (మత్తయి 16:18).

ప్రభువైన యేసు ఆరోహణము, తమకు ఆయన తెలియజేసిన దానిమీద అపొస్తలులు ఆధారపడి (అపొ. 1:4, 5), నూతన ఆరంభం సమీపంగా ఉందని వారెరిగారు. "– ప్రభువా, యీ కాలమందు ఇశ్రాయేలునకు రాజ్యమును మరల అనుగ్రహించెదవా?" అని వారాయనను అడిగారు (అపొ. 1:6). అందుకాయన – "కాలములను సమయములను తండ్రి తన స్వాధీనమందుంచుకొని యున్నాడు; వాటిని తెలిసికొనుట మీ పనికాదు. అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు ..." (అపొ. 1:7, 8) అని తెలిపాడు. క్రీస్తు ఆరోహణమైన పది దినాలకు, పరిశుద్ధాత్మ అపొస్తలుల మీద పెంతెకొస్తు దినాన కుమ్మరించబడ్డాడు (అపొ. 2:1–4). ఆ దినాన పేతురు ప్రసంగించిన తరువాత, మూడువేల మంది క్రీస్తులోనికి బాప్తిస్మము పొందినవారై ప్రభువుచే తన సంఘంలోనికి వారు చేర్చబడ్డారు (అపొ. 2:41, 47). దైవ ప్రేరేపితములగు ప్రవచనాలకును, భవిష్యత్తును గూర్చి ప్రభువు పలికిన మాటలకును నెరవేర్పుగా సంఘము ఉనికిలోనికి వచ్చింది. అపొ. 2నుండి ముందుకు క్రొత్త నిబంధనలో, సంఘము ఉన్నట్టే పలుకబడింది. క్రొత్త నిబంధనలో అక్కడనుండి మరెన్నడును సంఘము వస్తున్నట్టుగా ప్రవచన రూపంగా చిత్రింపబడలేదు.

కొరింథులో ఉండి, క్రీ.శ. 56 లేదా 57లో పౌలు రోమీయులకు ఉత్తరం వ్రాసినట్టు భావించబడుతుంది. అపొస్తలుల కార్యాల్లో యివ్వబడిన చరిత్ర ప్రకారం, అకయ, గ్రీసు, మాసిదోనియా ప్రాంతాలన్నిటిలో క్రీస్తు సంఘాలు స్థాపించబడ్డాయి. రోములో సహా పలు స్థానిక క్రీస్తు సంఘాలు స్థాపింపబడియున్నట్టు – రోమీయులకు వ్రాసిన పత్రిక సూచిస్తుంది. ఈ వాస్తవాల దృష్ట్యా, "క్రీస్తు సంఘములన్నియు మీకు వందనములు చెప్పుచున్నవి" అని పౌలు తన పత్రికను ముగించడం సబబుగానే ఉంటుంది (రోమా 16:16).

నేను బాలుడిగా క్షేత్ర భూముల్లో ఉన్న రోజుల్లో నా స్వంతం అనిపించుకునే స్వారి గుర్రం ఉంటే బాగుండునని కలలు కంటూ ఉండేవాడ్ని. నా స్నేహితులకు గుర్రాలున్నాయి, నాకు ఒకటి కావాలి. నేనును, నా స్నేహితులును కలిసి స్వారి చేస్తుంటే ఎంత సరదాగా ఉంటుందో అనేదాన్ని గూర్చి నేను ఆలోచిస్తున్న కొలది, నాకు గుర్రం కావాలనే కోర్కె

బలీయంగా మారింది. ఈ కోర్కె త్వరలోనే నా అతి పెద్ద ఆశగా మారిపోయింది. అది ఎంతో తప్పు అని నేడు నేను గుర్తించినా, కేవలం ఒక గుఱ్ఱాన్ని కలిగియున్న మాత్రాన నేను సంపూర్ణుడనై ఉంటానని నమ్మేవాడ్ని.

అప్పుడు డబ్బు కొదువగా ఉండేది, పదమూడేండ్ల ప్రాయం వచ్చేవరకు నా కోరిక నెరవేరలేదు. పనికొచ్చే ముసలి గుఱ్ఱం మాకొకటి ఉండేది. దుక్కి దున్నించుకునే ఆ గుఱ్ఱాన్ని విమోచనం చేసి పచ్చిక బీడులోనికి పంపివేశారు. పాత గుఱ్ఱం యిచ్చి కొన్ని డాలర్లు యిచ్చినట్టయితే, రెండేండ్ల స్వారి గుఱ్ఱాన్ని యిస్తానని మా పొరుగువాడు ముందుకు వచ్చాడు. మేము దాన్ని పుచ్చుకున్నాం, నేను లేత యువకునిగా ఆనందంపొందాను – బాలుడుగా కన్న నా కల నిజమయ్యింది.

నా జీవితంలో సంతోషకరమైన ఈ కాలంలోని విశేషమేమంటే, నేను నా గుఱ్ఱానికి పేరు పెట్టలేదు. అది వింతగా ఉంది, కదా? మేము దానికి రెక్స్ అనిగాని టార్చ్ అని గాని మరేమనిగాని పేరు పెట్టలేదు. "ఎడ్డీ యొక్క గుఱ్ఱం" అని మాత్రమే మేము దాన్ని సూచించాం. ఆ గుఱ్ఱం నాకు చాల ప్రత్యేకమయ్యిందిగా ఉండేది. అయితే ఏదో ఒక కారణాన్ని బట్టి నేను దానికి పేరివ్వలేదు. మా పొలంలోని కొండలను దాటి దాని మీద స్వారి చేశాను. ఒక సంవత్సరం రేడియో విన్యాసానికి సహా నేను దాన్ని తీసికొనిపోయాను గాని, నేను మాత్రం దానికి పేరు పెట్టినవాడను కాను. అది ఎల్లప్పుడు కేవలం "ఎడ్డీ యొక్క గుఱ్ఱమే."

"ఎడ్డీ యొక్క గుఱ్ఱము" అనే పద ప్రయోగం చాల సరళంగాను ఉద్రేకం కలిగించనిది గాను ఉన్నా, అది కొన్ని వాస్తవాలను బయలుపరచుతుంది. ఒక విషయమేమంటే, ఆ గుఱ్ఱం యొక్క సొంతగాడెవరో అ మాటలు తెలుపుతాయి.

అలాగే చెప్పాలంటే, క్రొత్త నిబంధన సంఘానికి ఫలాని పేరు అంటూ ఏదీ లేదు. వర్ణనతో కూడిన పదజాలంచే, అంటే "క్రీస్తు సంఘములు," "దేవుని సంఘములు," "సంఘము" అనే పదాలచే అది వర్ణింపబడింది. సంఘానికి పేరంటూ యివ్వాలనే క్రొత్త నిబంధన అధికారం నిజంగా లేదు. సంఘం ఎక్కడ కూడుతుందో, ఎవరు దానికి సొంతగారైయున్నారో దానితో అది గుర్తింపబడవచ్చు, లేదా సంఘం ఎవరిచే కూడినదై ఉందో చెప్పవచ్చు – ప్రత్యేకమైన పేరు దానికి ఒకటిచ్చే అధికారం మనకు లేదు. సంఘానికి పేరు పెట్టడం తగినట్టుగా ప్రభువు తలంచలేదు; కేవలం దాన్ని ఆయన "నా సంఘము" అని పిలిచాడు (మత్తయి 16:18).

మరో విషయం, "ఎడ్డీ యొక్క గుఱ్ఱం" అనే పేరు నా కోర్కె నెరవేరినట్లు సూచిస్తుంది. నేను నిజంగానే ఒక గుఱ్ఱాన్ని పొందాను. అలాగే "క్రీస్తు సంఘములు" అనే ప్రయోగం, క్రీస్తు సంఘం యిక్కడ ఉంది అన్నట్టు సూచిస్తుంది, ప్రభువు యొక్క వాగ్దానం నెరవేర్చబడింది. నేడు మనం క్రీస్తు సంఘంగా జీవించ వచ్చుననే వాస్తవాన్ని అది మనకు గుర్తుచేస్తుంది. సంఘము మొదటి శతాబ్దంలో ఉండియున్నట్టయితే, అది నేడును ఉండగలదు. రాజ్యము యొక్క ఆశీర్వాదములను మనం అనుభవించడానికి ముందుగా దేవుని యొక్క వాగ్దానం కొరకు మనం వేచియుండనవసరం లేదు. దేవుని వాక్యం యొక్క యథార్థత మీద మనం నమ్మికయుంచగలిగినట్టయితే, దేవుని యొక్క రక్షణా

విధానంలో ఆయన రాజ్యములోనికి ప్రవేశించి, ఆయన రాజ్యపు పౌరులముగా యిప్పుడు మనం జీవించగలం.

క్రీస్తు సంఘము నేడు మన మధ్య ఉన్నదాన్నిబట్టి ఆనందించుదాం. క్రీస్తు సంఘము వాస్తవ రూపం దాల్చిందన్న అద్భుతమైన సందేశాన్ని లోకానికి ప్రకటించడంలోను – దేశము, జాతి, నాగరికతలనే ఏ భేదము లేకుండ క్రీస్తును అంగీకరించిన ప్రతి ఒక్కరు దాన్ని అనుభవించవచ్చునని తెలియజేయడానికి నాతో కలిసిరండి.

## పవిత్రమైన బాంధవ్యం

రెండవది, "క్రీస్తు సంఘములు" అనే పేరు క్రీస్తుకును సంఘానికిని మధ్యనున్న ప్రత్యేకమైన సంబంధాన్ని సూచిస్తుంది. సంఘము క్రీస్తు యొక్క వింతైన సొత్తు అయ్యింది.

సంఘమును గూర్చి క్రొత్త నిబంధనలో ప్రధానమైన ఆలోచన ఏమంటే – అది క్రీస్తుచే సృజింపబడినదై ఆయనకు చెందినదై ఉంది అనేది. సంఘ స్థాపకుడుగా ఆయన చిత్రించబడ్డాడు. "ఈ బండమీద నా సంఘమును కట్టుదును; పాతాళలోకద్వారములు దానియెదుట నిలువనేరవు" అని ఆయన సెలవిచ్చాడు (మత్తయి 16:18). సంఘము నరమాత్రునిది గాక, తనదై ఉండాలని ప్రభువైన యేసు కోరుకొనుచున్నాడు. "ఆయన దానిని తన స్వరక్తంతో కొనియున్నట్టు చిత్రించాడు. తన స్వరక్తంతో ఆయన (క్రీస్తు) కొనిన దేవుని సంఘాన్ని కాయుడని ఎఫెసీ పెద్దలను పౌలు హెచ్చరించాడు" (అపొ. 20:28). సిలువపై త్యాగపూరితమైన ఆయన మరణంచేత క్రీస్తు సంఘాన్ని సృజించాడు. దానికితోడు, భూమిమీద ఆత్మ సంబంధమైన క్రీస్తు శరీరంగా సంఘము తెలుపబడింది. పౌలు యిలా వ్రాశాడు: "ఏలాగు శరీరము ఏకమైయున్నను అనేకమైన అవయవములు కలిగియున్నదో, యేలాగు శరీరముయొక్క అవయవములన్నియు అనేకములైయున్నను ఒక్క శరీరమైయున్నవో, ఆలాగే క్రీస్తు ఉన్నాడు" (1 కొరింథీ. 12:12). "అటువలె, మీరు క్రీస్తు యొక్క శరీరమైయుండి వేరు వేరుగా అవయవములై యున్నారు" (1 కొరింథీ. 12:27). క్రీస్తు శరీరమునకు శిరస్సైయున్నాడు. కొలస్సయులతో పౌలు యిలా అన్నాడు: "సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు; ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము, ఆయన ఆదియైయుండి మృతులలోనుండి లేచుటలో ఆది సంభూతుడాయెను" (కొలస్సీ. 1:18). తన విమోచనా బలికి ప్రతిఫలంగా, సంఘము క్రీస్తు యొక్క పనికి నెరవేర్పైయుంది.

క్రీస్తు సంఘముతో కలిగియున్న ఆయా బాంధవ్యాలను మనస్సునందుంచు కొన్నప్పుడు, పౌలు సంఘాన్ని "క్రీస్తు సంఘం" అని పలకడంలో మనం ఆశ్చర్యపడనక్కర లేదు. అత్యంత లోతైన భావంలో, సంఘము క్రీస్తు సంఘమైయుంది. తన సంఘాన్ని గూర్చి ప్రకటింపకుండ ఒకడు క్రీస్తును గూర్చి ప్రకటించలేడు, **ఒకడు క్రీస్తును గూర్చి ప్రకటించకుండ ఆయన సంఘాన్ని గూర్చి ప్రకటించలేడు. నిజంగా క్రీస్తుకు చెందిన ఎవడైనా ఆయనను తన సంఘంగా సేవిస్తాడు.** నిజమైన క్రీస్తు సంఘం కాని దేనిగానైనా ఉండ నిరాకరిస్తాడు. సంఘము క్రీస్తుకు సొంతమై ఆయనచే నడిపింపబడడం మాత్రమే గాక,

అది భూమిపై ఆయన ఆత్మ సంబంధమైన శరీరమై ఉంటుంది.

సంఘము క్రీస్తు యొక్క సొత్తయి ఉన్నదనే స్పష్టమైన ఉదాహరణను కీర్తిశేషుడు ఫాయ్ ఎల్. స్మిత్ అనే ఫలభరితమైన నమ్మకమైన సువార్తికుడు ఉపయోగించాడు. నీ యింటి పైకప్పు మీద సుత్తితో కొట్టుతున్న శబ్దం ఉదయకాలముననే నిన్ను లేపిందనుకో అని అతడన్నాడు. పడకమీదనుండి తుళ్లిపడి లేస్తావు, నీ చెవులనే నీవు నమ్మలేకపోతావు. నీవు యింకా నిద్ర మత్తులోనే ఉన్నావేమోనని నీ తలను గట్టిగా ఆడిస్తావు. మత్తుగా లేవని తెలుసుకుంటావు. "ఎవరో నా యింటి కప్పుమీద పని చేస్తున్నట్టున్నారు, అయితే నా యింటి కప్పును బాగు చేయుమని నేనెవరిని అడుగలేదు! ఎవడైనా నా యింటి కప్పుమీదికి ఎందుకు రావాలి?" అని నీకు నీవే చెప్పుకున్నావు. నీ అనుభవం కల కాదని తెలిసికొనడానికి అద్దంలో చూచుకున్నావు. నీవు చూచిన దానినిబట్టి భయకంపితుడవైనా, నీవు యింకా శరీరంలోనే ఉన్నావని నిశ్చయించుకున్నావు. త్వరగా బట్టలు వేసికొని ఏమి జరుగుతుందో చూచుటకు బయటికి వచ్చావు. నీ సంపూర్ణమైన దిగ్భ్రమకు, ఒక వ్యక్తి నీ యింటి పైకప్పుకు ఎక్కి నీ యింటి గులకరాళ్లను పగలగొడు తున్నాడు. పై కప్పులోని ఒక భాగాన్ని అతడు అప్పటికే తొలగించాడు. కండ్లకు కట్టినట్టు వణకుతున్నవాడవై, "ఏవండీ నీవు చేస్తున్న పనేమి? నా యింటి కప్పును బాగుచేయమని నేను నీకు చెప్పలేదే!" అని అనగలిగావు. "అయ్యా మీ యింటి ప్రక్కగుండా నేను అనుదినం వెళ్లుతూ ఉంటా. నేను యిటుగుండా వెళ్లుతున్న ప్రతి సారి, ఈ యిల్లు కట్టబడిన తీరు నాకు నచ్చలేదే" అని నాకు నేనే చెప్పుకుంటాను. "ఈ వారం చివరిలో నాకు కొంత సమయం దొరికింది, నా కోర్కెకు అనుకూలంగా ఉండేలా నీ యింటిని మార్చాలని నేను తీర్మానించుకున్నా. నా పనికి కూలి ఏమీ అడగను, సామానుగాని, గౌరవపదమైన డిజైన్‌కుగాని నీవేమీ యివ్వనక్కరలేదు" అని అన్నాడట.

---

**ఆయన సంఘాన్ని గూర్చి ప్రకటింపకుండ ఒకడు క్రీస్తును ప్రకటించలేడు, ఒకడు క్రీస్తును ప్రకటించకుండ నిజమైన సంఘాన్ని ప్రకటించలేడు.**

---

అలాటి మనిషికి నీవేమి బదులిస్తావు? నిన్ను తృప్తిపరచడానికి నీవు యిల్లు కట్టనక్కరలేదు. నీ యింటి అవసరతలు తీర్చుకొనడానికి నీ యిల్లే కట్టుకో. నా యిల్లు నీకు నచ్చకపోతే, దాన్ని నీవు పట్టించుకోనవసరం లేదు, దాన్ని వదలిపెట్టు. నా యింటిని మార్చడానికి నీకు హక్కులేదు ఎందుకంటె మార్పు చేయడానికి అది అతని యిల్లుకాదని నీవు అతనికి చెప్పుతావు.

నరునినుండి ప్రభువు తన సంఘాన్ని గూర్చి యిలాటి జవాబును పొందలేదా? "ప్రభువా, నీవు సంఘాన్ని ఏర్పరచిన తీరు నాకు నచ్చలేదు. నేను దానిని మార్చబో తున్నాను" అని నరులన్నారు. గర్విష్టులైన మత నాయకులు ప్రభువు యొక్క సంఘాన్ని మానవ కల్పిత సంస్థలుగా మార్చడానికి పూనుకున్నారు. ఏదియెలాగున్నా, సత్యమేమంటే,

మన యిండ్లు మనకు ఎంతగా సొంతమో, అలాగే సంఘము క్రీస్తు ప్రభువుకు సొంతమైయుంటుంది. ఏ నరుడేగాని ఏ గుంపేగాని దాన్ని మార్చే అధికారం కలిగినవారు కారు. అది క్రీస్తు యొక్క సంఘమైయుంది.

ప్రభువు సంఘాన్ని గూర్చి ఎవరికైనా ఏ వివాదమైనా ఉన్నయెడల, సంఘము తన యాజమాన్యం క్రిందను అధికారం క్రిందను ఉన్నందున, అది ప్రభువు వద్దకే కొనిపోవాలి. ఆయన దానికి శిరస్సు. ఆయన దానిని ఎలా కావాలని కోరుకుంటాడో ఎలా నడిపించుకుంటాడో అదంతా ఆయన యిష్టం మీదనే ఆధారపడియుంటుంది.

ఆయన సంఘంగా క్రీస్తుతో మనకున్న ప్రత్యేకమైన బాంధవ్యాన్ని గుర్తించుదాం. ఆయన శరీరంగా, మనం ఆయన చిత్తాన్ని జరిగించడానికి జీవిస్తాం. పౌలు యొక్క మాటలు మనకు ఎల్లప్పుడు యుక్తమైనవైయుంటాయి: “ఇప్పుడు నేను మనుష్యుల దయను సంపాదించుకొన జూచుచున్నానా దేవుని దయను సంపాదించుకొన జూచుచున్నానా? నేను మనుష్యులను సంతోషపెట్టగోరుచున్నానా? నేనిప్పటికిని మనుష్యులను సంతోష పెట్టువాడనైతే క్రీస్తుదాసుడను కాకయేపోవుదును” (గలతీ. 1:10).

## లేఖనానుసారమైన సూచన

మూడవది, “క్రీస్తు సంఘములు” అనే పద ప్రయోగం లేఖనాల్లో సంఘం బయలు పరచబడిన ఒక విధానమైయుంది. ఆత్మచేత నడిపింపబడినవాడై, సంఘాన్ని పౌలు క్రీస్తు సంఘమని వర్ణించాడు.

క్రీస్తు సంఘం లోకంలోనికి రావడం ఒక చారిత్రక సంభవమైయుంది. పాత నిబంధనయు, క్రొత్త నిబంధనలో ఆరంభ భాగమైన (నాలుగు సువార్త రచనలును) దానికొరకు ఎదురు చూచాయి. పాత నిబంధననుండి క్రొత్త నిబంధన తొలి భాగంవరకు బయలుపరచబడిన దేవుని సంకల్పాన్ని ఎవడైనా గ్రహించుకొన గలిగినట్టయితే, ఈ సంభవం మీద ఉంచిన ప్రాధాన్యతను బట్టి యిలా అడుగుతాడు: “అది వచ్చినప్పుడు క్రొత్త నిబంధన లేఖకులు సంఘాన్ని ఎలా సూచిస్తారు?” దానికి ఏ డెసిగ్నేషన్‌ను ఉపయోగిస్తారు?

ఒకడు తన పఠనాన్ని కొనసాగిస్తూ ఉండగా, పలు విధములైన సూచనలు, వర్ణనలు ఉపయోగింపబడ్డట్టు అతడు కనుగొంటాడు. అది “దేవుని సంఘము” (1 కొరింథీ. 1:2) లేక “దేవుని సంఘము” (1 థెస్స. 2:14); అది “జ్యేష్ఠుల సంఘము” (హెబ్రీ. 12:23); అది “పరిశుద్ధుల సంఘములు” (1 కొరింథీ. 14:33). తరచుగా అది కేవలం “సంఘము” అని సూచింపబడింది (ఎఫెసీ. 1:22), లేక “ఆసియాలోని సంఘములు” అన్నట్టు, ఫలాని స్థలంలో ఉన్న సంఘముగా సూచింపబడింది (1 కొరింథీ. 16:19).[1]

క్రొత్త నిబంధన సంఘానికి పరిశుద్ధాత్మ ఏ పేరును పెట్టలేదు. కల్వరి కొండ సంఘము, విమోచనా కృప యొక్క సీయోను సంఘము, పరిశుద్ధ సమాధి సంఘము వంటి వగైరా పేర్లతో లేఖనాల్లో సంఘము ఎన్నడు సూచింపబడలేదు. దానికి ఎవరు సొంతగాడో ఆయన పేరుతో అది పిలువబడింది, అది ఎక్కడ స్థానికంగా ఉందో

చెప్పబడింది, కాని దానికెప్పుడూ పేరు పెట్టబడలేదు.

లేఖనములలో “సంఘము” ప్రస్తుతీకరించిన రమ్యమైన సరళతకు మనం ముగ్ధులమై పోతాం. క్రొత్త నిబంధన ప్రసాదింపబడిన దినాల్లో, ఒకడు దానిలోనైనా ఉండాలి లేక దానిలో లేకయైనా ఉండాలి; ఒకడు సంఘంలోనైనా ఉన్నాడు లేక లోకంలోనైనా ఉన్నాడు. నేడైతే, కూలెడు మంచుగడ్డలవంటి మత శాఖల రూపం ఉన్నందునను, మానవ చట్టాలు, మానవ పేర్లతో అది కూడియున్నందునను మత ప్రపంచంవలన అవిశ్వాసులైన వారికి చిత్రించబడుతున్నది బహు చిందరవందరగా మిగిలిపోతుంది. జ్ఞాన వివేకంగలవారిని అది తబ్బిబ్బు చేస్తుంది. లోకవ్యాప్తంగా నేడు విస్తరించియున్న మత శాఖల ఉనికి ప్రభువైన యేసు నిర్మించిన క్రొత్త నిబంధన సంఘాన్ని మింగివేసింది. నిష్కాపట్యము లేక యథార్థత, సరళత్వము, సంఘానికున్న అందాన్ని కప్పివేయడానికి మానవ మత శాఖలు చేసినంత మరేదియు చేయలేదు. క్రొత్త నిబంధన క్రైస్తవులుగా ఉండుటకు క్రొత్త నిబంధన యొక్క పిలుపు అపార్థం చేసికోబడనంతగా మనలో ప్రతి ఒక్కనికి అనుగ్రహింపబడింది. క్రొత్త నిబంధన యొక్క సభ్యులుగా, వారి నమ్మకం క్రొత్త నిబంధన అనే ఆయన వాక్యానికీ, క్రీస్తుకు మాత్రమే సమర్పించబడాలి.

క్రొత్త నిబంధనలోని ఒక పేరు తీసికొని మన గ్రూపుకు పెట్టుకొని, క్రొత్త నిబంధన ఉపయోగించే మిగిలినవాటినన్నిటిని వెలికి త్రోసివేసినా, సంఘానికి క్రొత్త నిబంధన పేరు పెట్టుకొనడం తప్పే ఔతుంది. నిజమైన క్రొత్త నిబంధన సంఘం క్రొత్త నిబంధన ఉపయోగించిన వర్ణనలన్నిటిచే పేర్లన్నిటిచే పిలువబడినదైయుండాలి. ప్రతి ముఖ వైఖరి – సంఘం ఏమైయున్నదో, అది ఎవరికి సొంతమో దానిలో ఎవరుంటారో అనే ముఖ్యమైన అంతర్ దృష్టిని యిస్తుంది. ప్రతి రెఫరెన్స్ విలువైనదిగాను సంఘాన్ని గూర్చి ఉపయోగించేది గాను ఉండాలి. అయితే క్రొత్త నిబంధన వాటిని ఏ విధంగా ఉపయోగించిందో అవి కూడా అలాగే ఉపయోగింపబడాలి సుమీ. సంఘమును గూర్చి మతంలో పెద్ద ఎత్తున తారు మారు జరగడానికి రెండు కారణాలు: క్రొత్త నిబంధనకు ఎరుకైన పేర్లను సంఘానికి ఉపయోగించడం, మరియు సంఘం క్రొత్త నిబంధన ఉపయోగించిన పేర్లను అపార్థం చేయడం – అనేవి.

క్రొత్త నిబంధనను వెంటాడుతున్నానంటు, దానికి సంబంధించిన నిజమైన రుజువు చూపని ఒక మత శాఖ యొక్క కథ చెప్పబడింది. వారి కట్టడానికి ముందు వారొక క్రొత్త చిహ్నాన్ని పెడుతున్నారు. క్రొత్త నిబంధన క్రైస్తవుడొకడు వారి సభ్యులలో ఒకనితో మాట్లాడుతూ యిలా అన్నాడు: “కట్టడానికి ముందు మీరొక క్రొత్త చిహ్నాన్ని పెట్టబోతున్నట్టు నేను చూశాను.” “అవును, దాని విషయంలో మేము సగర్వంగా ఉన్నాము” అని అతడు బదులిచ్చాడు. “మీ మత శాఖ పేరు పెట్టడానికి బదులు, చిహ్నంలో ‘ఇది క్రీస్తు సంఘం’ అని వ్రాతలు వ్రాయుటకు అగు ఖర్చుకు ఏభై డాలర్ల చందా యిస్తానని” క్రైస్తవుడు అన్నాడు. “లేదు! అలా చేయడం మావల్ల కాదు; మా మత శాఖ పేరునే మేము చిహ్నంగా ఉంచాలి” అని ఆ సభ్యుడు చెప్పాడు. అప్పుడు ఆ క్రైస్తవుడు “సరే, ‘యిది క్రీస్తు సంఘం కాదు’ అని చిహ్నంలో వ్రాయుటకు ఖర్చుగా ఏభై డాలర్ల చందా యిస్తా”నన్నాడు. “మేము అలా చేయలేం; మేము క్రీస్తు సంఘమేనని” ఆ సభ్యుడు ప్రత్యుత్తరమిచ్చాడట.

ఈ చిన్న కథ నిజమైన భావన తెలియజేస్తుంది. ఒక గుంపు క్రీస్తు సంఘమని చెప్పుకొంటుంది, అది సమయంలో, చిహ్నంలో మాత్రం తమ మత శాఖ పేరు పెట్టుకొనడం మంచిదని కోరడం వింతగా లేదా? మనం ధరించడానికి కోరుకొనే పేరు మన స్వామి భక్తిని తీర్మానిస్తుంది.

"ఆవు దూడ యొక్క తోకను కాలు అని మనం పిలిస్తే, ఆవు దూడకు ఎన్ని కాళ్లుంటాయి?" అని అబ్రాహాం లింకన్ ఒకనితో అంటే, "దానికి ఐదుంటాయని" అతడు త్వరగా బదులిచ్చాడట. "లేదు ఆవు దూడకు నాలుగు కాళ్లే ఉంటాయి. తోకను కాలు అని పిలిచినంతమాత్రాన తోక కాలు కానేరదు!" అని లింకన్ గారు అన్నారట. ఈ ప్రతిపాదనలోని సత్యాన్ని అపార్థం చేసికోలేం. ఒక గుంపు క్రీస్తు సంఘం అని పిలుచుకున్నంత మాత్రాన, దానికదే క్రీస్తు సంఘమనే రుజువు కాదు. ఏదియెలాగున్నా, మరో భావనను ఆలోచింపవలసి ఉంటుంది: మనం నిజంగా క్రీస్తు సంఘంగా ఉండగోరితే, మనం తప్పక అలాగే సూచించుకోవలసి ఉంటుంది. **మనం ఏమైయున్నామో అలా పిలువబడ నిరాకరించడం ఎంత తప్పో మనం ఏమి కామో అదే అయ్యున్నట్టు పిలిపించుకొనడం కూడా అంతే తప్పు.**

నేడు మత ప్రపంచంలో ఉన్న నిజమైన అవసరం యింతకు ముందంతటికంటె ఎక్కువ విదితమై ఉంటుంది. క్రొత్త నిబంధన క్రైస్తవులంగా ఉండగోరితే మనం తిరిగి బైబిలుకు వెళ్లాలి. అలాగే క్రొత్త నిబంధన సంఘంగా ఉండాలంటే, క్రీస్తుకును ఆయన వాక్యానికిని స్వామి భక్తిని కనుపరచాలి. మత ప్రపంచంలో ఉన్న సంఘాలన్నీ కేవలం "సంఘమై," క్రైస్తవులు కేవలం క్రైస్తవులై ఉండగోరితే, సూర్య కాంతి ముందు మంచు విడిపోవునట్లుగా మత సంబంధమైన తారు మారు మాయమైపోతుంది. ఏ విధమైన మినహాయింపులు ఉంచుకోకూడదు. దాని భావమేమైయున్నా, అది ఎక్కడికి నడిపించినా, దానికి ఎంత చెల్లింపవలసి వచ్చినా, క్రీస్తుకును ఆయన వాక్యానికిని మన హృదయాలను సేవలను సమర్పించాలి.

## ముగింపు

"క్రీస్తు సంఘములు" అనే పద ప్రయోగం చిన్నదై దాదాపు గుర్తింపబడనిదైయున్నా, దాన్ని వినగోరినవారికి గొప్ప సందేశాన్ని ప్రసాదిస్తుంది. సంఘమును గూర్చిన ప్రముఖ సత్యాలను అది సూచనాప్రాయంగా ప్రకటిస్తుంది. మొదటిగా, సంఘం యొక్క వాస్తవికతను అది బయలుపరచుతుంది. రోమీయులకు పౌలు వ్రాసేటప్పుడు ప్రపంచ పటం మీద అనేక క్రీస్తు సంఘాల చుక్కలు కన్పిస్తున్నాయి. రెండవదిగా, క్రీస్తుకును, సంఘానికిని బహు ముఖ్యమైన బాంధవ్యాన్ని అది సూచిస్తుంది. సంఘము క్రీస్తు సంఘమే. అది ఆయనకు చెందింది. అది ఆత్మ సంబంధమైన ఆయన శరీరంగా పని చేస్తుంది. మూడవదిగా, పౌలు దినాల్లో క్రొత్త నిబంధన సంఘం పిలువబడిన ఒక పేరును ఆ పద ప్రయోగం చూపుతుంది.

ప్రభువు తీర్పు తీర్చబడిన ఆ రాత్రియందు ప్రాంగణంలో గుమికూడిన జనులతో

పేతురు వేచియున్నాడు. అతడు గుమ్మము వైపుకు వెళ్లగా, "అక్కడ నిలిచియున్నవారు పేతురు వద్దకు వచ్చి – నిజమే, నీవును వారిలో ఒకడవే; నీ పలుకు నిన్నుగూర్చి సాక్ష్యమిచ్చుచున్నదని అతనితో చెప్పిరి" (మత్తయి 26:73). అక్కడ గుమికూడినవారితో వేచియున్నాడే గాని పేతురు ఎక్కువగా మాట్లాడినవాడు కాడు. అయితే అక్కడ నిలిచిన వారిలో కనీసం ఒకని ప్రకారం, క్రీస్తు యొక్క శిష్యుల నోటనుండి వచ్చిన కొద్ది మాటలు వాని గుర్తింపును బయలుపరచాయి.

"క్రీస్తు సంఘములు" అనే రెండు పదాలు క్రైస్తవుల యొక్క నిజమైన గుర్తింపును సూచిస్తున్నాయి. సంఘమంటే ఏమో గ్రహించడానికి అవి మన కండ్లను తెరుస్తాయి. మన స్వామి భక్తికిని, ప్రేమకును తగిన వెలుగును ప్రకాశింపజేస్తాయి. సంఘము క్రీస్తు యొక్క సొత్తు, అది ఆయన ఆత్మ సంబంధమైన శరీరం.

"క్రీస్తు సంఘము" అని తగినట్టుగా పిలువబడే దానికంటె సంఘానికి యివ్వగల మిన్నయైన అభినందన లేదు. క్రైస్తవుల సముదాయానికి క్రీస్తు సంఘమని పిలిపించుకొనే దానికంటె గంభీరమైన తీర్మానం వేరొకటి ఉండదు. విన్‌స్టన్ చర్చిల్ యిలా అన్నాడు: "ఒకనియందు సద్గుణాన్ని పుట్టించడానికి శ్రేష్ఠమైన మార్గం వానికి సద్గుణం ఆరోపించడమే." క్రీస్తు సంఘమని మనలను మనం చూపుకున్నప్పుడు, మనం ఏమిగా మారడానికి పూనుకున్నామో అది ఎల్లరికి స్పష్టపర్చుతున్నాం.

క్రీస్తు ఏమైయున్నాడో ఎరిగి, ఆయన నిర్మించిన, ఆయనకు సొంతమైయున్న – ఆయన సంఘంలో భాగమైయుండగోరు "క్రీస్తు సంఘము" అనే చిహ్నం నీ హృదయం మీద ఉందా?

## పఠనం మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. "సిబ్బోలెతు" అనే పదం ఎఫ్రాయిామీయును ఎలా పట్టించింది?
2. సంఘం ఎప్పుడు స్థాపింపబడింది?
3. బాప్తిస్మమిచ్చు యోహాను సంఘాన్ని ఎలా సూచించాడు?
4. సంఘముతో క్రీస్తు కలిగియున్న వివిధ బాంధవ్యాలను పేర్కొనుము. ప్రతి బాంధవ్యానికి లేఖనమునుండి రుజువునిమ్ము.
5. సంఘము క్రీస్తుకు చెందినదని రుజువు చేయుము.
6. క్రొత్త నిబంధనలో సంఘము ఎలా సూచింపబడింది?
7. క్రొత్త నిబంధనలో సంఘానికి ఎప్పుడైనా పేరు పెట్టబడిందా?
8. క్రొత్త నిబంధన సంఘము పట్ల నేడు అవసరమైన సమర్పణను గూర్చి సంగ్రహముగా తెలుపుము.
9. నేడు సంఘము పొందగల అతి గొప్ప అభినందన ఏమైయుంటుంది?
10. ప్రభువు తీర్పు తీర్చబడిన రాత్రి పేతురు ఎలా గుర్తించబడ్డాడు?

సూచనలు

[1]"సంఘములు" అని కన్పించే యితర స్థలాలు – "గలతీయ సంఘములు" (1 కొరింథీ. 16:1; గలతీ. 1:2), "యూదయ సంఘములు" (గలతీ. 1:22), "లవొదికయ సంఘమునకు" (కొలస్సీ. 4:14), "థెస్సలొనీకయుల సంఘము" (1 థెస్స. 1:1).